నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం
3 మార్చి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



శంకర్ విలాస్ సెంటర్ లో.. ట్రాఫిక్ తో చెలరేగిన వివాదం.. పట్టించుకోని పోలీసులు

# కొత్త వాహన చట్టం అమలు సక్రమంగా జరిగేనా..



నారాకోడూరులో ట్రైనింగ్ ఎస్పి దీక్షిత ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం



పట్టాభిపురంలో ఇన్ ఫినిటీ జిమ్ నిర్వాహకులు 20 అడుగుల మేర ప్రధాన రహదారిని ఆక్రమించినా నోరెత్తని అధికారులు

- ప్రమాదాల నియంత్రణ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పేరుతోనే భూరి వసూళ్లు
- భారీ జరిమానాలతో భయాందోళనలో వాహనదారులు
- కొన్ని నేరాలకు ఐదు రెట్లు ఫైన్ లు
- మరికొన్ని నేరాలకు వేళల్లో ఫైన్ లు

**గుంటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలోకి అధికారం వచ్చిన కూటమి వాహనదారులపై భారీ జరిమానాలను విధించడానికి రంగం సిద్ధం చేసింది. ట్రాఫిక్ రూల్స్ ను క్రమబద్ధకరించడంతోపాటు, అభివృద్ధి అంశాలను దృష్టిలో పెట్టుకుని ఐదేళ్ల క్రితం వచ్చిన ని చిత్రంలో హీరో మహేష్ బాబు సీఎం పాత్ర పోషించిన విషయం అందరికీ తెలిసిందే. సీఎం పాత్రలో ఉన్న మహేష్ బాబు వాహనదారులపై భయంకరమైన పద్ధతిలో పాత రుసుముల స్థానంలో కొత్త రుసుములను విధించి వాహనదారులలో భయాన్ని కలిగించారు. రాష్ట్ర ఖజనా ఆదాయాన్ని పెంచారు. ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా అమలు చేసేలా ప్రణాళిక చేపట్టారు. అంతిమంగా చిన్న చిన్న పొరపాట్లకే భారీ జరిమానాలతో సామాన్యుల జేబులు చిల్లులయ్యాయంటూ .. ప్రతిపక్ష నేతలు అసెంబ్లీలోనే చర్చించే పరిస్థితి సినిమాలో కనిపిస్తుంది. వాస్తవంలో ట్రాఫిక్ నిబంధనల పేరుతో భారీ మొత్తంలో వసూలు చేస్తున్న అంశం పట్ల అసెంబ్లీలో చర్చలు ఉంటాయో లేదో తెలియదు కానీ ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ రూమబద్ధీకరణ పేరుతో ప్రభుత్వం వసూళ్ల కంటే గుంటూరు పోలీస్ శాఖ అధికారుల అవినీతి వసూళ్ళే అధికంగా ఉన్నాయంటూ వాహన దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలను నడిపేవారు ఎటువంటి తప్పులు చేయకుండా సక్రమంగా వాహనాలు నడపాలి. లేకుంటే నెల జీతంలో సగం ఖాళీ చేసుకోవాల్సిందే. లేదా వాహనాలు ఉన్న పళంగా పోలీసు వారికి అప్పగించాల్సిందే. ఇక నుంచి ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా భారీ జరిమానాకు గురికావాల్సి ఉంటుంది. లైసెన్సులు లేకుండా నడపడం, లైసెన్స్ లేనివారికి వాహనాలు ఇవ్వడం, అతివేగంగా వాహనాన్ని నడపడం, ఇన్సూరెన్స్ చేయించకపోవడం తదితర తప్పులు ఏమైనా ఉంటే ప్రభుత్వానికి భారీగా అపరాధరుసుం చెల్లించుకోవలసి వస్తుందని ముందస్తు హెచ్చరికలను ప్రభుత్వంతో పాటు పోలీస్ శాఖ అధికారులు జారీ చేసి ఉన్నారు. ఈ మేరకు నూతన వాహనదారుల వాహన చట్టంలో సవరించిన అపరాధరుసుం వివరాలను ప్రభుత్వం పొందుపరుస్తూ ఉత్తర్వులు జారీచేసినా గడిచిన రెండు రోజులలో ఏమాత్రం మార్పు కనిపించలేదు. కొన్ని నేరాలలో అపరాధ రుసుం **మిగతా 3వ పేజీలో**

## ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించి పోలీసు శాఖకు

# పేరు ప్రతిష్టలు తేవాలి

**రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి**







**గుంటూరు నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

విధి నిర్వహణలో నిర్భయంగా, నిష్పక్షపాతంగా, క్రమశిక్షణ, నిజాయితీ, పారదర్శకత, జవాబు దారితనంతో పనిచేసి ప్రజలకు అత్యంత సేవలు అందించి పోలీసు శాఖ యొక్క పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేయాలని గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి అన్నారు. ఆదివారం ప్రొబేషనరీ ఎస్సైలు శిక్షణ పూర్తి చేసుకొని గుంటూరు రేంజ్ ఐజి కార్యాలయంలో ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐజీ నూతనంగా పోలీస్ శాఖలోకి అడుగుపెడుతున్న ప్రొబేషనరీ ఎస్సైలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గుంటూరు రేంజ్ పరిధి కింద 53(36 మంది మగ, 17 మంది ఆడ) మంది ఎస్సైలు ఎంపికై శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జిల్లాలను కేటాయిస్తూ నియామక ఉత్తర్వులను అందజేశారు.ఆయా జిల్లాల వారీగా కేటాయింపులు. గుంటూరు – 22 మంది, పల్నాడు. – 13 మంది, బాపట్ల – 10 మంది, ప్రకాశం ఒకరు, నెల్లూరు ముగ్గురు, తిరుపతి నలుగురు ఈనెల 2 నుండి 06.తేదీ వరకు ప్రొబేషనరీ ఎస్సైలు సెలవు మంజూరు చేసి, తిరిగి ఈనెల 7వ తేదీ నుండి గ్రేహౌండ్స్ శిక్షణ కొరకు పంపించడం జరుగుతుందని తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి రూ.50,116 విరాళం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠం రాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి వి, అప్పారావు హేమలత దంపతులు 50 వేల 116 రూపాయలు అందజేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. అప్పారావు హేమలత దంపతులను ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి చిత్రపటమును తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి, ఫౌండర్ ట్రస్ట్, అర్చక స్వాములు పాల్గొన్నారు.



## ఏల్చూరి ఆత్మీయ సమావేశం పాల్గొన్న మన్నవ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ది ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షులు గా ఎన్నికైన యేల్చూరి వెంకటేశ్వర్లు ఆత్మీయ సమావేశంలో ఆదివారం ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ పాల్గొన్నారు.

## తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

వెస్ట్ ట్రాఫిక్ ఎస్ఐ సాంబశివరావు నాయక్



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గుంటూరు ట్రాఫిక్ డిఎస్పి రమేష్ పర్యవేక్షణలో ఎస్ ఐ సాంబశివ నాయక్ మాట్లాడుతూ మార్చి నెల 1 వ తేదీ నుండే వాహన చట్టంలోని కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయని గుంటూరు నగరంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి నిబంధనల మేరకు వాహనాలను నడపాలని చెప్పారు. హెల్మెట్ లేకపోయినా, నిబంధనలో పాటించకపోయినా భారి మొత్తంలోనే జరిమానాలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా కారు నడిపే టప్పుడు కూడా సీటు బెల్టు వరసుకోవాలని, అతివేగం ప్రాణహానికి మూలం అవుతుందని వాహనదారులకు సూచించారు. వాహనదారులు డ్రైవర్ తో సహా వెనక కూర్చున్న వ్యక్తికి కూడా హెల్మెట్ ఉండాలని కొత్త చట్టం లో ఉందన్నారు. హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి అని ట్రాఫిక్ ఎస్ఐ సాంబశివ నాయక్ ఒక ప్రకటనలో గుంటూరు నగర ప్రజలకు తెలియజేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

**కౌంటింగ్ సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ**
**ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి**








**గుంటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణ గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ఎన్నికల ఓట్ల కౌంటింగ్ కు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తెలిపారు. ఆదివారం ఏసీ కళాశాల ఉమ్మడి కృష్ణ గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం శాసన మండలి ఎన్నికలు కౌంటింగ్ కు ఏర్పాట్లు చేసిన కౌంటింగ్ హాల్లో కౌంటింగ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమం అనంతరం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ తో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణ- గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ఎన్నికల ఓటింగ్ ఫిబ్రవరి 27వ తేదీన ముగిసిన అనంతరం అన్ని జిల్లాల బ్యాలెట్ బాక్సులు కౌంటింగ్ జరిగే ఏసీ కళాశాలలోని స్ట్రాంగ్ రూములోకి తరలించి బ్ ్ర ద వ ర చ డ ం జరిగిందన్నారు. శాసనమండలి ఎన్నికలు పోలింగ్ దాదాపు 69.5 శాతం జరిగినందున దాదాపు 2.41 లక్షల ఓట్లు లెక్కించాల్సి ఉందన్నారు. బ్యాలెట్ పేపర్, మొదటి ప్రాధాన్యత ఓట్లు విధానంతో లెక్కింపు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రక్రియ ప్రకారం కౌంటింగ్ సుమారు రెండు నుంచి మూడు రోజులు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రాథమికంగా కౌంటింగ్ మొదటి రౌండ్లో పోలింగ్ బూత్ వారీగా పోలైన ఓట్లను సరిచూసుకొని మిక్సింగ్ చేస్తారన్నారు. తదుపరి చెల్లుబాటయ్యే ఓట్లను వెరిఫై చేసి మొదటి ప్రాధాన్యత ఓట్లను లెక్కించడం జరుగుతుందన్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కింపు పూర్తి అయ్యే సమయానికి నిర్దేశించిన కోటా ఓట్లు వచ్చిన అభ్యర్థిని గెలుపొందినట్టు ప్రకటించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఎవరికి నిర్దేశిత కోట ఓట్లు రాకపోతే ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థులను ఎలిమినేట్ చేస్తూ వారికి వచ్చిన తదుపరి ప్రాధాన్యత ఓట్లను అభ్యర్థులకు పంచుతూ కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓట్లు లెక్కింపు కోసం మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహించేలా 750 మంది సిబ్బందిని వివిధ డ్యూటీలు కేటాయించడం జరిగిందన్నారు. అభ్యర్థులు సైతం ఏజెంట్లను మూడు షిఫ్టుల్లో నియమించుకునేలా అవకాశం కల్పించామన్నారు. కౌంటింగ్ ప్రదేశం మొత్తం మూడంచెల పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని గుర్తింపు కార్డు లేకుండా ఎవర్ని కౌంటింగ్ ప్రాంతానికి అనుమతించడం జరగదన్నారు. అదే విధంగా కౌంటింగ్ హాల్లోకి సెల్ ఫోన్లు అనుమతించరని, పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన తర్వాత మాత్రమే కౌంటింగ్ హాల్లోకి ఏజెంట్లను, కౌంటింగ్ సిబ్బందిని అనుమతించడం జరుగుతుందన్నారు. ఓట్లు లెక్కింపు సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేసేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, వీటితో పాటు ఇతర అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు

# జిల్లా అధ్యక్షునిగా చెరుకూరి తిరుపతిరావు బాధ్యతల స్వీకరణ

**గుంటూరు మేజర్ న్యూస్ :** బిజెపి గుంటూరు జిల్లా కార్యాలయం స్థానిక లాల్ పురం రోడ్ లోని బిజెపి జిల్లా కార్యాలయం వాజ్ పాయ్ భవన్ నందు జిల్లా పరిశీలకులు శ్రీనివాసరాజు, ఎలక్షన్ ఆఫీసర్ చిగురుపాటి కుమారస్వామి, బీజేపీ సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు వారి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షునిగా చెరుకూరి తిరుపతిరావు బాధ్యతలు స్వీకరణ తీసుకోవడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షునిగా నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నాకు ఈఅవకాశం ఇచ్చిన పార్టీ పెద్దలందరికి నా నమస్కారాలు తెలియజేస్తున్నాను అని అలాగే రాబోయే రోజుల్లో భారతీయ జనతాపార్టీ బలోపేతానికై నావంతు కృషి చేస్తానని, పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎలక్షన్స్ లో భారతీయ జనతాపార్టీ జెండాని ఎగరవేసే విధంగా పార్టీని ముందుకు తీసుకెళ్తానని జిల్లాలోని అందరి సహకారంతో కలిసి పని చేసి పార్టీని సమర్థవంతంగా ముందుకు తీసుకు వెళ్ళే విదంగా తగు నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. ఈబాధ్యత స్వీకరణ కార్యక్రమానికి బీజేపీ సీనియర్




నాయకులు జమ్ముల శ్యామ్ కిషోర్, నేరెళ్ల మాధవరావు, కొత్తూరి వెంకట సుబ్బారావు, మకుటం శివ, శనక్కాయల అరుణ, యడ్లపాటి స్వరూపరాణి, ఈదర శ్రీనివాసరెడ్డి, టుబాకో బోర్డు చెర్మన్ యస్వంత్, గాజుల వెంకయ్య నాయుడు, భీమినేని చంద్రశేఖర్, కొక్కెర శ్రీనివాసయాదవ్, పాలపాటి రవికుమార్, జగ్గారపు శ్రీనివాసరావు, జంధ్యాల రామలింగ శాస్త్రి, పాండురంగ విట్టల్, తీయగూర వెంకట కృష్ణా రెడ్డి, చరక కుమార్ గౌడ్, వై.వి.సుబ్బారావు, చుండురు ఉమామహేశ్వర రావు, శనక్కాయల ఉమా శంకర్, జిల్లా పదాధికారులు, మోర్చా అధ్యక్షులు, అసెంబ్లీ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జిల్లా అధ్యక్షునికి అభినందనలు తెలియజేసారు.

# రాజ్యాంగ రచన- ముఖ్యాంశాలు

గుంటూరు, మేజర్ న్యూస్ : 1946లో క్యాబినెట్ మిషన్ ప్లాన్ ద్వారా మొట్ట మొదటిసారిగా రాజ్యాంగ పరిషత్‌కు 1946లో ఎన్నికలు జరిగాయి. రాజ్యాంగ పరిషత్లో మొత్తం సభ్యుల సంఖ్య 389. వీరిలో 292 మంది రాష్ట్రాల నుంచి, 93 మంది సంస్థానాల నుంచి, నలుగురు చీఫ్ కమిషనర్ ప్రావిన్స్ ఆఫ్ ఢిల్లీ, అజ్మీర్, కూర్గ్, బ్రిటిష్ బలోచిస్తాన్ నుంచి ఎన్నికయ్యారు. ఆగస్టులో ఎన్నికలు పూర్తయ్యి కాంగ్రెస్ 208 స్థానాలను, ముస్లిం లీగ్ 73 స్థానాలు గెలుచుకున్నాయి. తర్వాత కాంగ్రెస్తో విభేదించి ముస్లిం లీగ్ తప్పుకుని పాకిస్తాన్కు వేరే పరిషత్తు మౌంట్ బాటన్ ప్లాన్ ప్రకారం జూన్ 3న స్థాపించారు. అలా విడిపోయిన తర్వాత భారత రాజ్యాంగ పరిషత్లో 299 స్థానాలు ఉన్నాయి. రాజ్యాంగ పరిషత్ తొలి సమావేశం 1946 డిసెంబరు 9న జరిగింది. రాజ్యాంగ పరిషత్తు తాత్కాలిక స్పీకర్గా సచ్చిదానంద సిన్హా వ్యవహరించారు. 1946 డిసెం బరు 11న జరిగిన సమావేశంలో డాక్టర్ బాబు రాజేంద్ర "ప్రసాద్ను రాజ్యాంగ పరిషత్ శాశ్వత అధ్యక్షుడిగా ఎన్నుకు న్నారు. అంతర్జాతీయంగా పేరొందిన న్యాయవాది బెనగల్ నర్సింగరావును రాజ్యాంగ పరిషత్ ముఖ్య సలహాదారుగా నియమించారు. తొలి రాజ్యాంగ ముసాయిదాను ఆయనే రాశారు. 1946 డిసెంబర్ 13న జవహర్లాల్ నెహ్రూ చారిత్రాత్మక 'లక్ష్యాల తీర్మానాన్ని (ఆబ్జెక్టివ్ రెజల్యూషన్)' రాజ్యాంగ పరిషత్లో ప్రవేశపెట్టారు. భారతదేశాన్ని ఒక సార్వభౌమాధికార, స్వతంత్ర, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా రూపొందించ మని రాజ్యాంగ పరిషత్తు విన్నవించారు. నెహ్రూ ప్రవేశపెట్టిన లక్ష్యాల తీర్మానం రాజ్యాంగ తత్వానికి, ఆదర్శాలకు, లక్ష్యాలకు మూలం. ఇది ప్రవేశికకు ప్రధాన ఆధారం. రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగ రచనకు 22 కమిటీలను నియమించింది. ఈ కమిటీల్లో అత్యంత ముఖ్యమైంది రాజ్యాంగ రచనా కమిటీ (డ్రాఫ్టింగ్ కమిటీ). ఇది 1947 ఆగస్టు 29న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన ఆరుగురు సభ్యులతో ఏర్పాటైంది. అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, ఎన్.గోపాల స్వామి అయ్యంగార్, సయ్యద్ సాదుల్లా, డాక్టర్ కె.ఎం. మున్షీ, బి. ఎల్. మిత్తర్, డి.పి. ఖైతాన్ సభ్యులు. తర్వాత మరో సభ్యుడిగా ఎన్. మాధవ రావును కమిటీలోకి నామినేట్ చేశారు. డి.పి. ఖైతాన్ మరణంతో ఏర్పడిన ఖాళీని టి.టి. కృష్ణ మాచారితో భర్తీ చేశారు.

డ్రాఫ్టింగ్ కమిటీ మొదటి సమావేశం 1947 ఆగస్టు 30న జరిగింది. ముసాయిదా కమిటీ రెండు డ్రాఫ్టును తయారు చేసింది. రాజ్యాంగ ముసాయిదాను 1948 ఫిబ్రవరి 21న ప్రచురించారు. ఈ రాజ్యాంగ ప్రతిపై 7,635 సవరణలు ప్రతిపా దించగా, 2,473 సవరణలు ఆమోదం పొందాయి. రాజ్యాంగ పరిషత్ ఈ ముసాయిదాను 114 రోజులు పరిశీ లించి 1949 నవంబర్ 26న ఆమోదించింది. మొత్తం మీద రాజ్యాంగ రచనకు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది. భారత రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది.రాజ్యాంగం అనేది ప్రతి దేశంలో అత్యున్నత చట్టం. మన దేశంలో కూడా రాజ్యాంగం అత్యున్నత చట్టం. రాజ్యాంగం ద్వారానే రాజ్యంలో శాసనవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయ వ్యవస్థలకు అధికారాలు సంక్రమిస్తాయి. ప్రజలకు సైతం వారి ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛలు రాజ్యాంగం ద్వారానే లభిస్తాయి. అందుకే రాజ్యాంగాన్ని దేశ భవిష్యత్ విధాతగా పేర్కొంటారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి 1946 నుంచి 1949 వరకు దాదాపు 60కి పైగా సమావేశాలు జరిగాయి.




వాటిలో రాజ్యాంగానికి సంబంధించి రాజ్యాంగ పరిషత్ సభ్యులు, ముసాయిదా కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

**ఆమోదానికి మూడు పఠనాలు**

1948 నవంబర్ 4న అంబేద్కర్ రాజ్యాంగం తుది ముసాయిదాను అధికారికంగా రాజ్యాంగ సభలో ప్రవేశపెట్టారు. సభ సభ్యులందరికీ దీని కాపీని అందించారు. దీన్నే రాజ్యాంగం ప్రథమ పఠనం అంటారు. అనంతరం, రాజ్యాంగ సభ సభ్యులు అందించిన సలహాలు, సూచనలతో రాజ్యాంగాన్ని మరోసారి సవరించారు.

1948 నవంబర్ 15న ద్వితీయ పఠనం ప్రారంభమైంది. రాజ్యాంగం ముసాయిదాలోని ప్రతి ఆర్టికల్ను రాజ్యాంగ సభ కూలంకషంగా చర్చించింది. ఈ ప్రక్రియ 1949 అక్టోబర్ 17వ తేదీ వరకు కొనసాగింది. డ్రాఫ్టింగ్ కమిటీ రాజ్యాంగం ముసాయిదాను మళ్లీ రివైజ్ చేసింది.

చివరిగా, 1949 నవంబర్ 14న తిరిగి రాజ్యాంగ సభలో ముసాయిదాను ప్రవేశపెట్టారు. దీన్ని తృతీయ పఠనం అంటారు. ఈ ముసాయిదాను సభలో ప్రవేశపెట్టినప్పుడు అంబేద్కర్ ప్రసంగిస్తూ, "అసెంబ్లీ ద్వారా నిర్ణయించిన ఈ రాజ్యాంగాన్ని ఆమోదించాలి" అని ప్రతిపాదించారు.

ఈ ప్రతిపాదనను రాజ్యాంగ సభ సభ్యులు అంగీకరించారు. ఎట్టకేలకు 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందింది. రాజ్యాంగ సభ సభ్యులు అందరూ దీనిపై సంతకాలు చేశారు.

రాజ్యాంగ సభలో ఎక్కువ చర్చలు డ్రాఫ్టింగ్ కమిటీ రూపొందించిన రాజ్యాంగం ముసాయిదాలపైనే జరిగాయి.

రాజ్యాంగ సభ నిర్వహించిన 166 సమావేశాల్లో 114 రాజ్యాంగం ముసాయిదాలపై జరిగినవే.

**రాజ్యాంగ పీఠిక.. పూర్తి పాఠం**

"భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ : సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వాతంత్ర్యాన్ని, అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చడానికి, వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి మన ఈ రాజ్యాంగ పరిషత్ 1949, నవంబర్ 26వ తేదీన ఎంపిక చేసుకొని, శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము".

**రాజ్యాంగ పీఠిక – పద పరిచయం**

సార్వభౌమ (సర్వసత్తాక): భారతదేశం ఒక సర్వసత్తాక దేశం అనగా దేశంలోని అన్ని వ్యవహారాలను రాజ్యాంగాని కి లోబడి మనమే నిర్వహించుకోవడం. బయటి వారెవరూ దేశ వ్యవహారాలను నిర్దేశించలేరు.

సామ్యవాద : ఈ పదం 42వ రాజ్యాంగ సవరణలోచేర్చినప్పటికీ, రాజ్యాంగంలోని కొన్ని ఆదేశిక సూత్రాలలో సామ్యవాద భావాలు వున్నాయి. సామ్యవాద దేశంలో సంపదలో ప్రజలకు తగిన భాగస్వామ్యం వుండాలి. అతి కొద్ది మంది చేతుల్లో డబ్బు, పరపతి, సంపద ఉండిపో కూడదు. భూమి, పరిశ్రమలు, పెట్టుబడులపై ప్రభుత్వం నియంత్రణ చేస్తూ అందరికీ హక్కు ఉండేలా చూడాలి.

లౌకికతత్వం : లౌకిక దేశమనగా ప్రజలకు, ప్రభుత్వానికి గలసంబంధం కేవలం రాజ్యాంగం, చట్టం, న్యాయం ద్వారా ఉండాలి. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ పదం పీఠికలోకి చేర్చబడింది. ప్రజల మతాల ఆధారంగా ఎక్కువ తక్కువలు ఉండవు. అన్ని మతాలు సమానంగా గౌరవించబడతాయి. దేశానికి అధికార మతమంటూ ఏదీ లేదు. పౌరులందరూ వారికి ఇష్టమున్న మతాన్ని ఆచరించుకోవచ్చును.

ప్రజాస్వామ్యం : భారతదేశంలో ప్రజలే ప్రభువులు (దేశా నికి స్వాములు). అందువలన భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశం. ప్రజలే పాలకులను ఎన్నికల విధానం ద్వారా ఎన్నుకు ంటారు. ఒక వ్యక్తి ఒక ఓటు అనే సిద్ధాంతంపై భారత ప్రజాస్వామ్యం ఆధారపడింది. ప్రజాస్వామ్యం కేవ లం రాజకీయ పరంగానే కాకుండా సామాజిక, ఆర్థికపరం గా కూడా అన్వయించుకోవాలి.

గణతంత్రం : గణతంత్ర ప్రభుత్వంలో, పాలకులను ప్రజలే ఎన్నుకుంటారు, వారసత్వ రాచరికంగానో, నియంత నియం త్రణలోనో ఉండదు. ఒక పరిమిత కాలం వరకు ప్రజల ద్వారా నేరుగా గానీ, పరోక్షంగా గానీ, దేశాధినేత ఎన్నుకోబడతాడు.

**న్యాయం** : భారతదేశం తన పౌరులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించాలి.

సామాజిక న్యాయం: సామాజిక న్యాయమనగా సమాజంలో ఎలాంటి ఉన్నతి తరగతి వర్గాలు ఉండకపోవటమే. కుల, సంప్రదాయ, మత, వర్ణ, లింగ, స్థాన భేదాల ఆధారంగా ఎవరినీ ఎక్కువ తక్కువ చేసి చూడకూడదు. సమాజంలోని అన్ని రకాల వివక్షలను నిర్మూలించడమే భారతదేశ లక్ష్యం.

ఆర్థిక న్యాయం: ఆర్థిక న్యాయమనగా జీతం, ఆస్తులు,ఆర్థిక హోదా ఆధారంగా స్త్రీ, పురుషుల మధ్య ఎలాంటి వ్యత్యా సాన్ని చూపకపోవడం. ఆర్థిక వనరులను వికేంద్రీకరిస్తూ, ఆర్థి కంగా బాగుపడేందుకు అందరికీ సమాన అవకాశాలను అంది వ్వడమే భారత ప్రభుత్వ లక్ష్యం. తద్వారా అందరికీ గౌరవంగా జీవనోపాధి సంపాదించుకునేందుకు అవకాశాలు ఇవ్వాలి.

**రాజకీయ న్యాయం** : రాజకీయ న్యాయమనగా సమానంగా, స్వేచ్ఛగా, న్యాయంగా అవకాశాలు ప్రజలకు కల్పిస్తూ వారిని రాజకీయాలలో పాల్గొనేలా చేయడం. ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా రాజకీయ హక్కులు ప్రదానం చేయటమే లక్ష్యం.

స్వేచ్ఛ : ఆలోచనలో, భావ ప్రకటనలో, విశ్వాసంలో, ఆరాధనలో ప్రతి పౌరుడికి స్వేచ్ఛ ఉంటుంది.

సమానత్వం : ప్రజాస్వామ్యంలో అతి ముఖ్య ఆదర్శం సమానత్వం. అంటే అన్ని రకాల అసమానతలను, వివక్షలను రద్దు చేసి, ప్రతి వ్యక్తి వికాసానికి అవసరమైన అవకాశాలను కల్పించాలి.

సోదరభావం : వైవిధ్యంగల దేశంలో ప్రజలు కుల, మత,ప్రాంతీయ భాషా ద్వేషం లేకుండా సోదరభావాన్ని పెంపొందించుకుని దేశ సమైక్యత సమగ్రతలను కాపాడుకోవాలి.

**రాజ్యాంగం-ప్రాథమిక హక్కులు**

ప్రాథమిక హక్కులు, పౌరులకు తమ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి పరచుకొనుటకు, బాధ్యతగలిగిన పౌరులుగా హుందాగా జీవించుటకు, ప్రభుత్వపరంగా,

మిగతా 7వ పేజీలో

## రైతులకు ప్రయోజనం లేని బడ్జెట్

### ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి

**తెనాలి, మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ బడ్జెట్ రైతులకు ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చే విధంగా లేదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి పేర్కొన్నారు. ధాన్యం, మిర్చి, శెనగ పంటలకు ధరలు లేక రైతన్నలు ఆందోళన చెందుతున్నా రన్నారు. ఈ పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకునేందుకు ధరల స్థిరీకరణకు సంబంధించి రూ. 3 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం రూ. 300 కోట్ల విదిల్చిందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో అన్నదాత సుఖీభవ పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వమే రూ. 29 వేలు ఇస్తుందని చెప్పి ఇప్పుడు కేంద్రంతో కలిపి ఇస్తామని చెప్పడం రైతాంగాన్ని మోసగించడం కాదా అని ప్రశ్నించారు. ఈ బడ్జెట్ సమావేశంలోనే రైతులకు రైతులకు నూతన చట్టం తీసుకురావాలని కోరారు. పంట రుణాలు, పరిహారం, పంట భీమాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సాంబిరెడ్డి డిమాండ్ చేశారు.

**ఐదురెట్లు పెంచిన ప్రభుత్వం...**

లైసెన్స్ లేని వ్యక్తికి వాహనదారుడు తన వాహనాన్ని ఇచ్చే పక్షంలో ఆ వ్యక్తి పోలీసులకుగాని, రవాణాశాఖ అధికారులకు గాని తనిఖీలు నిర్వహించినప్పుడు పట్టుబడితే ఇంతవరకూ చెల్లిస్తూ వస్తున్న 1000 రూపాయల అపరాధరుసుం ను పక్కన పెట్టి తాజాగా పెంచిన రేట్ల మేరకు 5 వేల రూపాయిల వరకూ చెల్లించుకోవలసి వస్తుంది. అదే విధంగా లైసెన్స్ లేకుండా వాహనం నడిపే వ్యక్తికి ఇంతవరకూ 500 రూపాయిలు వసూలు చేయగా, నూతన చట్టం ప్రకారం 5 వేల రూపాయల వరకూ జరిమానా వసూలు చేస్తారు. మైనర్ వాహనం నడిపితే ఇంతవరకూ 500 రూపాయిలు వసూలు చేస్తుండగా, ఇప్పుడు దానిని 10 వేల రూపాయిలకు పెంచారు. అతివేగంగా వాహనాలను నడిపితే చిన్న వాహనాలకు ఇంతవరకూ 400 రూపాయిలు వసూలు చేస్తుండగా, ఇప్పుడు దాని మొత్తాన్ని 1,000 రూపాయిలకు పెంచారు.పెద్ద వాహనాలకు 500 రూపాయిలు వసూలు చేస్తుండగా, ఇప్పుడు 2 వేల రూపాయలకు పెంచారు.

### వాహనాన్ని ప్రమాదకరరీతిలో నడిపితే రూ. 2 వేల నుండి రూ.10 వేలు ఫైన్..

వాహనాన్ని ప్రమాదకరరీతిలో నడిపే పక్షంలో ఇంతవరకూ 1,000 రూపాయిలు వసూలు చేస్తుండగా మొదటిసారి పట్టుబడ్డప్పు 2000 రూపాయిలు అపరాధరుసుం వసూలు చేస్తారు. రెండవసారి పట్టుబడితే దానిని 10 వేల రూపాయిలవరకూ వసూలు చేయనున్నట్లుగా ప్రభుత్వం ఉత్తర్వులలో పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్, ఫిట్నెస్ లేని వాహనాలు నడిపితే ఇంతవరకూ మొదటిసారి పట్టుబడినప్పుడు 2 వేల రూపాయిలు, రెండవసారి పట్టుబడినప్పుడు 4 వేల రూపాయిలు వసూలు చేస్తుండగా, తాజా చట్టం ప్రకారం మొదటిసారి పట్టుబడితే 5 వేల రూపాయలు, రెండవసారి పట్టుబడితే 8 వేల రూపాయల వరకూ అపరాధరుసుంగా వసూలు చేయబోతున్నారు.

**రేసింగ్ కి రూ. 5 వేల నుండి రూ. 10 వేలు ఫైన్..**

వాహనాలను రేసింగ్ చేసే విధంగా నడిపితే ఇంతవరకూ 1000 రూపాయిలు అపరాధ రుసుం వసూలు చేస్తుండగా, తాజాగా దానిని మొదటిసారి పట్టుబడితే 5 వేల రూపాయలు, రెండవసారి పట్టుబడితే 10 వేల రూపాయలవరకూ పెంచారు. సీటుబెల్టు ధరించని వారికి, హెల్మెట్ పెట్టుకోని వారికి ఇంతవరకూ 100 రూపాయిలు జరిమానా విధిస్తుండగా, పెంచిన రేట్ల మేరకు దీనిని 1000 రూపాయిలుగా నిర్ణయించారు. సైలెన్సర్ మార్చి పెద్దపెద్ద శబ్దాలు చేస్తూ వాహనాలు నడిపేవారినుంచి ఇంతవరకూ 500 రూపాయిలు ఫీజు వసూలు చేస్తుండగా, తాజాగా దానిని మొదటిసారి పట్టుబడితే 1,000 రూపాయలు, రెండవసారి పట్టుబడితే 2 వేల రూపాయలవరకూ ఫైన్ విధిస్తారు. ఇన్సూరెన్స్ లేని వాహనాలు నడిపేవారికి ఇంతవరకూ 1,000 రూపాయిలు అపరాధ రుసుం వసూలు చేస్తుండగా, తాజా ఉత్తర్వుల మేరకు దానిని మొదటిసారి పట్టుబడ్డ వారి నుంచి 2000 రూపాయలు, రెండవసారి పట్టుబడ్డవారి నుంచి 4000 రూపాయిలు వసూలు చేయనున్నట్లుగా ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. దీనిని ఇప్పుడు మార్చి 1వ తేదీ నుంచే అమలు చేయడానికి ఇటు పోలీసుశాఖ, అటు రవాణాశాఖ కూడా నిర్ణయించింది. అయినా కొందరిలో మార్పులు రావడం లేదు.

**ప్రజలకు అవగాహన**



గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ సీఐ ఏ. అశోక్ కుమార్ మార్చి ఒకటవ తారీఖు నుండి కొత్తగా అమలవుతున్న ట్రాఫిక్ చలానాల అవగాహన గురించి ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా వివరాలు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మార్చి ఒకటవ తారీఖు నుండినుండి మోటార్ వెహికల్ చట్టం ఉల్లంఘనలకు క్రొత్త అపరాధ రుసుము అమలులోకి వచ్చినందున వాహనదారులందరూ తెలుసుకోవాలన్నారు. వాహన దారులందరూ తమ వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్లను సక్రమంగా ఉంచుకొనవలెను, వాహనాలను నడిపేటప్పుడు వాహన చట్టం ఉల్లంఘనకు పాల్పడరాదు. ఎవరైనా వాహన చట్ట ఉల్లంఘనకు పాల్పడిన వారిపై కొత్తగా అమలులోకి వచ్చిన చలానాలను విధించబడును కావున ప్రజలందరూ కొత్తగా వచ్చిన చలానాలపై అవగాహన కలిగి ఉండాలి. వాహనదారులందరూ సక్రమంగా వాహన డాక్యుమెంట్లను ఉంచుకుని, వాహన చట్టం రూల్స్ ను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

## దాతల సహకారంతో యాత్రికులకు అన్నదానం



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం ఇస్సపాలెంలో కొలువుదీరిన శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయాన్ని 200 మంది యాత్రికులు ఆదివారం సందర్శించారు. ఈసందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. పూలు, కాయకర్పూరం సమర్పించారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో దాతలు రేపాల శ్రీనివాసరావు, కొత్తమాసు వెంకయ్య సహకారంతో యాత్రికులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కపలవాయి విజయ్ కుమార్, కిలారు వెంకట్రావు, బత్తుల మురళి, చేగు వెంకటేశ్వర్లరావు, రావి క్రింది వెంకట సుబ్బారావు, కే ఎం ఎల్ ప్రసాద్, ఏ వి ఆర్ కె సత్యనారాయణ, వెల్లంపల్లి కేశవరావు కనమర్లపూడి శారద, కోటవాణి పాల్గొన్నారు.

## 11న ఇ - టెండర్, షీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం పాటలు



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో ఈనెల 11వ, తేదీన ఇ- టెండర్, సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. గత నెల 17వ తేదీన జరగవలసిన వివిధ లైసెన్స్ హక్కులు వాయిదా పడిన ఈ – ప్రొక్యూమెంట్ టెండర్, షీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం పాటలు ఈనెల 11 మంగళవారం ఉదయం గం. 10 లోపు టెండర్ షెడ్యూల్సును కార్యాలయం నందు ఏర్పాటుచేసిన టెండర్ బాక్స్ నందు షరతు నిబంధనలకు లోబడి దాఖలు చేయు అవకాశం కలదని తెలిపారు.

## నేరాల నియంత్రణకు డ్రోన్ నిఘా

**రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నేరాల నియంత్రణకు డ్రోన్ నిఘా ఏర్పాటు చేసినట్లు మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు. ఆదివారం మంగళగిరి –తాడేపల్లి కార్పోరేషన్ పరిధి కాజ టోల్ ప్లాజా వద్ద విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ వెంకట్ మాట్లాడుతూ... డ్రోన్ కెమెరాల సహాయంతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టడమే కాకుండా అతివేగంగా నడిపే వాహనాలను గుర్తించి సంబంధిత వాహనదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రోన్ కెమెరాలతో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని, జూదరులతో పాటు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను సులభంగా గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కావున ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ రాదని సూచించారు.

# పేరుకే 25 కేజీలు బియ్యం బస్తా, బస్తాలో ఉండేది 24 కేజీలే






- యథేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్న వ్యాపారులు
- అడిగితే ఎక్కడైనా అంతే అంటూ సమాధానం
- తూతూ మంత్రంగా తనిఖీలు సాగిస్తున్న అధికారులు
- నష్టపోతున్న ప్రజలు

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పట్టణంలో పలు దుకాణాలను 25 కేజీ బియ్యం బస్తా అంటూ 24 కేజీలు వస్తాను అమ్ముతున్నారు. అదేమిటంటే అందరూ అమ్మేది 24కేజీలు అంటున్నారు. 25 కేజీలు బస్తాకు 1300 రూపాయల నుండి 1400 తీసుకుంటూ 24 కేజీల బియ్యాన్ని ఇస్తున్నారంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తూనికల కొలతల అధికారులు ఎప్పుడైనా చర్యలు చేపట్టి జరిమానాలు విధించినప్పటికీ మళ్లీ సదా మామూలే. ఇప్పటికైనా అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టి దీని మీద పూర్తి చర్యలు తీసుకోవాలనీ ప్రజలు కోరుకుంటున్నారు. అన్నం పర బ్రహ్మ స్వరూపం, ప్రతి ఒక్కరికి నిత్యవసరమనే విష యాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు తరచుగా సోదాలు నిర్వహించి వినియోగదారులకు నష్టం వాటిల్లకుండా చూడాలని సామాన్య ప్రజలు వాపోతున్నారు.

# నూరు శాతం ఆస్తి పన్ను వసూళ్లు జరగాలి... కమిషనర్ పులి శ్రీనివాసులు




**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్ను నూరు శాతం వసూళ్లు జరగాల్సిందేనని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం సెట్ కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లు, అడ్మిన్ కార్యదర్శులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మార్చి నెల ప్రారంభమైనందున రెవెన్యూ విభాగ ప్రతి అధికారి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పన్ను బకాయి ఉన్న ప్రైవేట్ ఆస్తుల్లో రూ.165 కోట్లకు ఇప్పటి వరకు రూ.90 కోట్లు వసూళ్లు జరిగిందని, మార్చి చివరికి మరో రూ.50 కోట్లు వసూళ్లు చేయాలన్నారు. పన్ను వసూళ్లకు రెవెన్యూ ఇన్స్పెక్టర్, రెవెన్యూ అధికారి, డిప్యూటీ కమిషనర్ల వారీగా రోజువారీ లక్ష్యాన్ని నిర్దేశించామని, అందుకు తగిన విధంగా క్షేత్ర స్థాయిలో వసూళు జరగాలన్నారు. పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్న వాటికి డిప్యూటీ కమిషనర్లు భాధ్యత తీసుకోవాలని, పన్ను వసూళ్ల అధిక ప్రాధాన్యత అయినందున విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుంటూరు నగర ప్రజలు తమ ఆస్తి, ఖాళీ స్థల, నీటి కుళాయి చార్జీలను సకాలంలో చెల్లించాలని, తద్వారా నగరంలో అభివృద్ధి పనులు వేగంగా జరిగేందుకు వీలు కల్గుతుందన్నారు. ఇప్పటికే 2024-25 రెండవ అర్ధ సంవత్సరం చివరికి వచ్చామని, నెలాఖరు వరకు వేచి ఉండకుండా నగరపాలక సంస్థకు బకాయిలు మొత్తం చెల్లించాలని, ఏప్రిల్ 1 నుండి పన్ను పై నెలకు రూ.100కు రూ.2 వడ్డీ జమ అవుతుందన్నారు. మార్చి నెలలో సెలవు రోజుల్లో కుడా క్యాష్ కౌంటర్లు యధావిధిగా పని చేస్తాయని, పన్నులను జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంల్లోని క్యాష్ కౌంటర్లతో పాటుగా, భారత్ పేటలోని 140 సచివాలయంలోని క్యాష్ కౌంటర్లలో చెల్లించవచ్చన్నారు. కావున నగర పాలకసంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను, నీటి మీటర్ చార్జీలు, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# పసలేని రాష్ట్ర బడ్జెట్ : బోయపాటి రామాంజనేయులు విమర్శ




**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఆదివారం ఉదయం 12 గంటలకు సిపిఐ ఎమ్మెల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర బడ్జెట్పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగినది ఈ సమావేశానికి సిపిఐ ఎమ్మెల్ లిబరేషన్ పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్ కే ఫిరోజ్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బోయపాటి రామాంజనేయులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మేడిపండు వలె ఉందని మేడిపండు అందంగా కనపడిన లోపల అన్ని పురుగులు ఉంటాయన రాష్ట్ర బడ్జెట్లో అంకెల గారి దెబ్బ అభివృద్ధి ఎక్కడ కనిపించటం లేదని ప్రధానంగా నిరుద్యోగ భృతి గురించి లేదని తల్లికి వందనం బడ్జెట్లో ప్రకటించలేదని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం లేదని మహిళలకు ఇస్తామన్నా నెల 1500 రూపాయలు బడ్జెట్లో ఎక్కడ ప్రకటించలేదని రాష్ట్ర బడ్జెట్లో అభివృద్ధిని సంపదని సృష్టించే మార్గాలు ఎక్కడ లేదని కొనియాడారు వ్యవసాయ రంగం అన్నదాత అన్నదాత సుఖీభవ పథకానికి ఏరా కొరగానే నిధులు కేటాయించారని ప్రాజెక్టులకు ఎక్కడ నిధులు కేటాయించలేదని అందువలన ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని పేర్కొన్నారు భవిష్యత్తులో ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటంకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కలిసి పోరాటాలు చేద్దామని పిలిపించారు పల్నాడు జిల్లా సిపిఐ ఎమ్మెల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి తోట ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగాన్ని పారిశ్రామికరంగానే సేవారంగాన్ని పూర్తిగా విస్మరించారని రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టు గురించి ప్రస్తావనలేదని పల్నాడు జిల్లాలో వినుకొండ ఎమ్మెల్యే మాచర్ల ఎమ్మెల్యే ఇద్దరు ఎమ్మెల్యేలు ఉండి కూడా వరికపూడి శాల ప్రాజెక్టుకి నిధులు కేటాయించకపోవడం బాధాకరమైన విషయం అని మార్చి నెలలోనే త్రాగునీరు లేక బొల్లాపల్లి మండల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆ ప్రాజెక్టు వస్తే సాగు తాగు నీరు కి ఇబ్బందుండదని ఇప్పటికైనా ప్రజలందరూ ఐక్యంగా వరికపూడి శాల ప్రాజెక్టు సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఈ ఎమ్మెల్యేలు నమ్ముకుంటే మరో 20 సంవత్సరాలు కూడా ప్రాజెక్టు పూర్తి కాదని ఇప్పటికైనా ప్రజలు పార్టీలకు అతీతంగా పోరాటంలో భాగస్వాములై ప్రాజెక్టు సాధించుకోవాలని పిలుపునిచ్చారు మాల మహానాడు నియోజవర్గ అధ్యక్షులు కీర్తి పార్టీ వెంకటేశ్వర్లు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎస్సీలకు చాలా అన్యాయం జరిగిందని గత బడ్జెట్ కంటే నిధులు చాలా తక్కువ కేటాయించాలని ఆవేదం చెందారు ఇప్పటికైనా ప్రజలందరూ ఐక్యమై ప్రత్యేక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలిపించారు సిపిఎం నాయకులు మోహన్ చందు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజలను నిరాశపరిచిందని విద్యకు కేటాయించిన నిధులు చాలా తక్కువ అని గత ప్రభుత్వం కంటే ఏడు వేల కోట్లు పైగా తగ్గించారని వ్యవసాయ రంగానికి అన్నదాత సుఖీభవ కి సగానికి సగం తగ్గించారని మెగాడీఎస్ గురించి ప్రస్తావనేలేదని నిరుద్యోగ భృతి గురించి ఈ బడ్జెట్లో కేటాయించలేదని ఇది కార్పొరేట్ శక్తులు కనుక్కోలంగా ఉందని ఆవేదన చెందారు ఈ సమావేశంలో ఏఐసీసీ టు యు భాస్కర్ సంఘం దుర్గాప్రసాద్ రైతు సంఘం నాయకులు మామ వెంకటేశ్వర్లు మాల మహానాడు నాయకులు మొదలగు వారు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ప్రారంభమైన తరావీహ్ నమాజ్‌లు

- తరావీహ్ నమాజ్ తో గత పాపాల మన్నింపు
- మసీదుల్లో నెల రోజుల పాటు తరావీహ్ నమాజ్‌లు ఆచరించనున్న ముస్లింలు



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసం శనివారం సాయంత్రం నెలవంక దర్శనంతో ప్రారంభం కావడంతో అదే రోజు రాత్రి ముస్లిం లు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థన (తరావీహ్ నమాజ్) లు ప్రారంభించారు. 'తరావీహ్' అనే పదానికి 'విశ్రాంతి తీసుకోవడం అని అర్థం. రంజాన్ సమయంలో ఆరాధనలో ముఖ్యమైన భాగం తరావీహ్ నమాజ్. చివరి రోజువారీ ప్రార్థన అయిన ఇషా నమాజ్ అనంతరం ముస్లింలు చేసే ప్రత్యేక ప్రార్థనే తరావీహ్ నమాజ్. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలోనే తరావీహ్ నమాజ్ ప్రారంభమైంది. మొహమ్మద్ ప్రవక్త (స.అ.సం) ఇలా అన్నారు. ఎవరైతే రంజాన్ అంతటా విశ్వాసం యొక్క నిజాయితీతో, ప్రతిఫలం పొందాలనే ఆశతో తరావీహ్ నమాజ్ పాటిస్తారో వారి గత పాపాలు క్షమించ బడతాయి. ఖురాన్ – హదీస్ ల ప్రకారం తరావీహ్ నమాజ్ లో 11 రకాతుల నమాజ్ చేస్తారు. మసీదుల్లో నెల రోజుల పాటు నిర్వహించే తరావీహ్ నమాజ్ లో మత గురువులు మొత్తం దివ్య ఖురాన్ పారాయణం పూర్తి చేస్తారు. రంజాన్ మాసంలో తరావీహ్ నమాజ్ చేసే వారికి గొప్ప ప్రతిఫలం లభించడంతో పాటు గత పాపాలు మన్నించబడతాయని ముస్లింల నమ్మకం. తరావీహ్ నమాజ్ చేయడం సున్నత్. మహిళలు, పిల్లలు కూడా మసీదుకు హాజరుకావాలి. ఎందుకంటే ఇది ముస్లింల మధ్య ఐక్యతను చాటడంతో పాటు వారి సంబంధాలను మరింత బలపర్చుతుంది.

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం : సామినేని కోటేశ్వరరావు





**యడ్లపాడు, మేజర్ న్యూస్:** మానవ శరీరము లో ని అవయవాలు అన్నింటిలో కళ్ళు ప్రధానమైనవి అని అందుకే సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని వైద్యరంగంలో నానుడి అని ప్రముఖ వ్యాపారవేత్త, అనంతలక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ చైర్మన్ సామినేని కోటేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని బోయపాలెం అనంత లక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ ఆవరణలో కీర్తిశేషులు సామినేని పానయ్య మరియు నాగరత్నమ్మల జ్ఞాపకార్థం సామినేని చారిటబుల్ ట్రస్ట్ మరియు శంకర కంటి ఆసుపత్రి పెదకాకానివారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరమును ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని నమ్మిన నా తల్లి తండ్రులను స్మరించుకుని వారి జ్ఞాపకార్థం ఎంతోకొంత సేవ చేయాలన్న ఆలోచన తో ఈ కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరం లో కంటి సమస్యలతో బాధపడుచున్న 500 మందికి పరీక్షలు నిర్వహించగా 250 మందికి శుక్లముల ఆపరేషన్ అవసరాన్ని గుర్తించారు. వారందరికి సామినేని చారిటబుల్ ట్రస్ట్ వారు శంకర కంటి ఆసుపత్రి నందు పూర్తి ఉచితంగా ఆపరేషన్ చేయించుటకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమమునకు ట్రస్ట్ చైర్మన్ సామినేని కోటేశ్వర రావు అధ్యక్షత వహించగా మిల్లుడైరెక్టర్ సామినేని పణి కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహింపబడినది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్రీనివాస కుమార్, అతిథులుగా ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్స్ మిల్స్ అసోసియేషన్ సెక్రటరీ మల్లేశ్వర కుమార్, యూనియన్ బ్యాంక్ విశ్రాంత జనరల్ మేనేజర్ డా. రాజు, యాక్సిస్ బ్యాంక్ ఆంధ్రప్రదేశ్ సర్కిల్ హెడ్ రియాజ్, యాక్సిస్ బ్యాంక్ విజయవాడ సెంటర్ హెడ్ కోటేశ్వరరావు మరియు యాక్సిస్ బ్యాంక్ రిలేషన్ షిప్ మేనేజర్ లీలా కృష్ణ పాల్గొన్నారు.

# విలేకరిపై దాడి... జనసేన నాయకుడిపై ఫిర్యాదు

## నిందితుడుని అరెస్ట్ చేయాలంటున్న యూనియన్ నేతలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రముఖ దినపత్రిక విలేఖరి యడ్లూరి రమణయ్యపై వట్టిచెరుకూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ప్రత్తి భావన్నారాయణ శనివారం సాయంత్రం ముట్లూరులో విచక్షణారహితంగా దాడి చేసి పరుష పదజాలంతో దుర్భాషలాడారు. ఈ సంఘటనపై ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ రమణయ్యను పరామర్శించి దాడి చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వట్టిచెరుకూరు పోలీస్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. సీఐ రామానాయక్ ను కలసి ఫిర్యాదును అందచేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ విలేకరిపై గౌరవం లేకుండా, విధులు నిర్వహిస్తున్న వ్యక్తిపై బాధ్యత లేకుండా దాడికి తెగపడటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే జనసేన పార్టీ మండలాధ్యక్షుడుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అతనిపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు పుల్లగూర భక్తవత్సలం, విలేకరులు పొనకల శ్రీనివాసరావు, జోగి ఆనంద్,జెట్టి పరమేశ్వరరావు, వీరయ్య,శ్రీనివాసరావు,సుబ్బారావు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## లింగంగుంట్ల అగ్రహారం భూములకు మహర్దశ

### త్వరలో భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** హైదరాబాద్ పుష్పగిరి మఠంలో స్వామివారిని కలిసిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు,ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు, లింగంగుంట్ల గ్రామ పెద్దలు సానుకూలంగా స్పందించి రిజిస్ట్రేషన్లకు ముహూర్తం.. రిజిస్ట్రేషన్లకు సీఎం చంద్రబాబు నాయుడును ఆహ్వానించనున్న ఎంపి,ఎమ్మెల్యే.

## నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో పాల్గొన్న గజ్జల



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట సన్నిధి ఫంక్షన్ హాల్ నందు నకరికల్లు మండలం చల్లగుండ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తాటిపర్తి కోటిరెడ్డి మనుమరాలు హసీత నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి. ఈ కార్యక్రమంలో నకరికల్లు మండలం వైస్ ఎంపీపీ మేడం ప్రవీణ్ రెడ్డి, నాయకులు యర్రం హనిమిరెడ్డి, వంగ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## వైసిపి గుంటూరు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా వినోద్



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు,మార్చి : వైసిపి గుంటూరు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా చిన్నాబత్తిన వినోద్ కుమార్ నియమితులైనారు. ఈ మేరకు ఆదివారం వైసిపి కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు చిన్నాబత్తిన వినోద్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యా వ్యవస్థ కుదేలైందని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 – 2024 మధ్య జగనన్న పాలనలో విద్యార్థులకు స్వర్ణ యుగం అని గంటా పదంగా చెప్పొచ్చు అన్నారు. నాడు – నేడు ,ఫీజు రీయింబర్స్ మెంట్,అమ్మ ఒడి,విద్యా దీవెన ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేరని వినోద్ కుమార్ గుర్తు చేశారు. తన పై నమ్మకంతో మరోమారు ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తా అని,అలాగే తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ వినోద్ కృతజ్ఞతలు చెప్పారు.


కారులో గొర్రెలను ఎత్తుకెళ్లిన దొంగలు.

## యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు



**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :** " దాచుకునే వారి కంటే దోచుకునే వారు తెలివైన వారు " అనే చందంగా దొంగలు సరికొత్తగా ఆలోచిస్తున్నారు. చోరీ చేసినా దొరక్కుండా ఉండేందుకు సర్వ ప్రయత్నాలు చేస్తున్నారు. మండల పరిధిలోని పలుదేవర్లపాడు గ్రామంలో గొర్రెల యజమాని ఎడ్వర్డు కు చెందిన 15 గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు కారులో అపహరించుకొని వెళ్లారు. శనివారం రాత్రి జరిగిన ఈ సంఘటనపై యజమాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి సీసీ కెమెరాలు ద్వారా కారులో ఎత్తుకెళ్లిన సంగతిని గుర్తించారు. నెంబర్ ప్లేట్ వద్ద లైట్లు వెలగడం తో సీసీ కెమెరాలలో నెంబర్ గుర్తించడం కష్టతరమైంది. కేసును చేదించేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు.

## వివాహవేడుకల్లో పాల్గొన్న గజ్జల బ్రదర్స్



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అబ్బూరు గ్రామంలో చింతపల్లి శ్రీనివాసరావు పుల్లమ్మ కుమారుడు వెంకట్రావు వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి, డాక్టర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తం, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ అన్నపూర్ణమ్మ, ఎంపీటీసీ కేఆర్ చౌదరి, కొండలరావు, యానాది, నెల్లూరు వెంకట్, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు•

## సత్తెనపల్లిలో వీడిన కిడ్నాప్ మిస్టరీ

**మూడు రోజుల క్రితం కిడ్నాప్ - చేదించిన పోలీసులు**

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన పోలిశెట్టి ఆంజనేయ తరుణ్ రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పాటు హెూటల్ వ్యాపారాలు చేస్తున్నాడు. అతన్ని గత నెల 25న సయ్యద్ నన్నే తో పాటు మరో ముగ్గురు కారులో ఎక్కించుకొని కిడ్నాప్ చేశారు. వడ్డీ డబ్బుల కోసమే చిత్రహింసలకు గురి చేశారని ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు. శుక్రవారం రాత్రి పేరేచర్ల ఉన్నట్లు గుర్తించారు. సంఘటనా స్థలానికి చేరుకుని కిడ్నాపర్లను అదుపులోకి తీసుకొని తరుణ్ విడిపించి బాధితుడు ఆరోగ్య పరిస్థితి సక్రమంగా లేకపోవడం తో సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు.

## నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండాలి : ఎస్ఐ సురేష్



**నకరికల్లు మేజర్ న్యూస్ :** నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని నకరికల్లు ఎస్ఐ పి.సురేష్ అన్నారు. ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానికి కస్తూర్బా గాంధీ స్కూల్ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడారు. విద్యార్థినులకు నేరాలపట్ల అవగాహను కల్పించారు.

## రాష్ట్ర బడ్జెట్ పై నేడు రౌండ్ టేబుల్ సమావేశం



**గుంటూరు మేజర్ న్యూస్ :** జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10:30 గంటలకు గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో 2025 - 26 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు, మాజీ మంత్రివర్యులు టిడిపి సీనియర్ నేత డొక్కా మాణిక్య వరప్రసాద్, ముప్పాళ్ళ నాగేశ్వరరావు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జూపూడి రంగరాజు బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు, గాదె వెంకటేశ్వరరావు ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు, షేక్ మస్తాన్ వలీ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తదితరులు ప్రసంగిస్తారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే ప్రజా సంఘాలు, మేధావులు, పౌర సంస్థల ప్రతినిధులు హాజరుకావాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# కత్తులతో యువకుల వీరంగం





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పట్టణంలో మద్యం మత్తులో ఒక వ్యక్తిపై ముగ్గురు యువకుల దాడి చేశారు. 6వ వార్డుకు చెందిన తమ్మిశెట్టి ఆంజనేయులు గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే సరుకుల నిమిత్తం దుకాణం వద్దకు వెళ్లిన ఆంజనేయులుపై మారణాయుధాలతో గోపి అతని ఫ్రెండ్స్ దాడి చేశారాని చెప్తున్న బాధితుడు. అతన్ని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి తరలించారు.దాడి చేసే సమయంలో యువకులకు కూడా స్వల్ప గాయాలవ్వగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన వారిని పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి, కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు పోలీసులు.

# ఛలో పిఠాపురం పోస్టర్ల ఆవిష్కరణ



**జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**

**గుంటూరు మేజర్ న్యూస్ :** మార్చి 14 న పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన 12 వ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుందని గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ విదేశాల్లో ఉన్న జనసేన సానుభూతిపరులు ఈ సభకు రికార్డ్ స్థాయిలో తరలిరానున్నరన్నారు. శనివారం శ్రీనివాస రావుతోటలో ఛలో పిఠాపురం పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ అంటూ కొనియాడారు. అవినీతి, అరాచకం, దాష్టికం , కులమతాలతో కునారిల్లుతున్న రాజకీయ వ్యవస్థలో పవన్ కళ్యాణ్ విలువలతో కూడిన రాజకీయాలతో ముందుకు సాగుతూ వ్యవస్థలో గొప్ప మార్పును తీసుకురావటం ముదావహమన్నారు. నిజాయితీ, నిబద్ధత, నిస్వార్థ సేవ అనే పునాదులపై జనసేన నిర్మాణం జరిగిందన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు, ఉద్యమాలు చేసి వారికి కొండంత అండగా జనసేన శ్రేణులు నిలిచాయన్నారు. జనసేన ప్రస్థానం రాజకీయ లబ్ది కోసం కాదన్నారు. జనసేన చేసే ప్రతీ ఆలోచన, వేసే ప్రతీ అడుగు ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసమేనన్నారు. జగన్ మూర్ఖ పరిపాలన నుంచి ప్రజల్ని జనసేన విముక్తి చేసిందన్నారు. పోటీ చేసిన ప్రతీ చోట గెలిపించి రాజకీయ రంగ చరిత్రలో ఏ పార్టీకి ఇవ్వనంత గొప్ప మెజారిటీని ప్రజలు జనసేనకు ఇచ్చారన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత బాధ్యతతో పార్టీ శ్రేణులు ముందుకు సాగుతామని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో రెల్లి నేత సోమి ఉదయ్ కుమార్, మెహబూబ్ బాషా, మిద్దె నాగరాజు, కోలా అంజి, స్టూడియో బాలాజీ, వడ్డె సుబ్బారావు, నండూరి స్వామి, తాడికొండ శ్రీను, ఇల్లా చిరంజీవి, ఆలా గోవింద్, మాడుగుల నరసింహా రెల్లి, గోపిశెట్టి రాజశేఖర్, మహేష్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిల్వ పచ్చళ్ళు అనారోగ్యమా? ఔషధమా?

**గుంటూరు, మేజర్ న్యూస్ :** హలో మీ అరోగ్యము కోసం, 2 నిమిషాలు ఆలోచించండి.. పూర్వం, అంటే 50 సంవత్సరాల క్రితం వరకు ప్రతి ఇంటిలో సుమారుగా, పచ్చడి అన్నం 70 శాతం, కూర అన్నం 30 శాతంగా తినేవారు. అయినా వారు చాలా చాలా ఆరోగ్యంగా ఎక్కువ కాలం జీవించి ఉన్నారు. దీనికి గల కారణం, వారు పచ్చడిలో వాడిన పదార్థముల ఔషధీ గుణాలు. పచ్చడిలో కచ్చితంగా అన్నీ న్యాచురల్ (ప్రకృతి వ్యవసాయం) పదార్థములు మాత్రమే వాడాలి. కారం ,పసుపు,మెంతిపిండి, ఆవపిండి ,సముద్రపు ఉప్పు, గానుగ నూనె మరియు ఇంగువ లు అనేక అనేక ఔషధ గుణాలు కలిగి ఉన్న పదార్థములు.

**పచ్చడికి సంబందించిన కొన్ని ముఖ్య విషయాలను తెలుసుకుందాం..**

కారము: ఇది రక్తనాళాలు గడ్డకట్టకుండా కాపాడి, రక్తప్రసరణ సవ్యంగా జరుగుటకు దోహదం చేయును. తద్వారా గుండెకు సంబంధించిన రోగములు రాకుండా కాపాడును.దీనిలో విటమిన్ ఎ, బి,సి పుష్కలంగా ఉంటాయి. పసుపు:.మన భారతీయ సనాతన సాంప్రదాయ ఆయుర్వేద ఔషధం.దీనిలో కుర్కుమిన్ అనే ఒక రోగ నిరోధక వ్యవస్థను మెరుగు పరిచే గుణం ఉంటుంది. ఇది క్యాన్సర్ రాకుండా దోహదం చేస్తుంది. గానుగ నూనెలు: గానుగ నూనెలలో (పల్లి నూనె, నువ్వుల నూనె) ఉండే ఎంజైమ్స్, లిపిడ్ గుణాలను శరీరము మెరుగ్గా సంగ్రహించే విధముగా చేస్తుంది. **మెంతిపిండి :** జీర్ణవ్యవస్థను సక్రమంగా చేసి క్లోమము సక్రమంగా వృద్ధిచేస్తుంది. సముద్రపు ఉప్పు: నాన్ అయొడైజ్డ్ సాల్ట్ :పచ్చడి నిల్వ సామర్థ్యం చాలా చక్కగా ఉంటుంది. అంతే కాకుండా మన తిన్న ఆహారాన్ని జీర్ణం చేసే వ్యవస్థ ఉంటుంది. మన శరీరానికి కావల్సిన అత్యంత శక్తివంతమైన అటువంటి కొన్ని సుగుణాలు పొటాషియం లాంటివి దీంట్లో మెరుగ్గా ఉంటాయి. (అయోడిన్ ఉప్పు ఆరోగ్యానికి ఎంతో హానికరం. థైరాయిడ్ వంటి ఎన్నో జబ్బులకు ఇదే ప్రధాన కారణం. మార్కెట్లో సాధారణంగా మనకు దొరికేది అయొడైజ్డ్ ఉప్పు కావున, దానిని వాడకూడదు) ఇంగువ: ఇది తిన్న ఆహారాన్ని సరిగా జీర్ణమై, రక్తంలో శక్తిగా మారుటకు ఉపయోగంగా ఉంటుంది. పచ్చడి లో వాడే ఆహార పదార్థములలో ఇన్ని ఔషధీ గుణాలు ఉన్నప్పటికీ, వాటిని పండించే విధానం లో విపరీతమైన విషపూరిత రసాయనాలు వాడడం వలన, శరీర ఆరోగ్య వ్యవస్థను కాపాడవలసిన ఆహార పదార్థాలు, మన ఆరోగ్యాన్ని విపరీతంగా నిర్వీర్యం చేస్తున్నాయి. ఉదాహరణకి ఒక మిరపపంట కాలవ్యవధిలో, అంటే తొమ్మిది నెలల వ్యవధిలో, సుమారుగా 40 సార్లు పురుగు మందులు వాడతారు. అందువలన మనము పచ్చడి ద్వారా ఆరోగ్యాన్ని పొందాలంటే, ఖచ్చితముగా విష రసాయనాలు వాడకుండా పండించిన పదార్థాలు మాత్రమే వాడాలి. ఒక సంవత్సరంలో ఒక కుటుంబం మొత్తానికి కావలసిన కారము మరియు పసుపు సుమారుగా 3నుంచి 5 కేజీలు మాత్రమే. కావున మీరందరూ, కారం, పసుపు, మెంతులు, గానుగ నూనెలు మరియు ఆవాలను మీకు దగ్గరలోని ప్రకృతి వ్యవసాయం చేసే రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేయటానికి ప్రయత్నించండి. ఈ విధంగా చేసిన యెడల అది మనకు ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా ప్రకృతి వ్యవసాయ రైతులకు కూడా చేయూత అందించ వచ్చును.

# రాజ్యాంగ రచన- ముఖ్యాంశాలు

(3వ పేజీ తరువాయి)

చట్టరీత్యా ఇవ్వబడిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు. ఇక్కడ ప్రభుత్వమనగా, భారత దేశంలో అధికారం గల అన్ని రంగాలు. వీటిలో భారత ప్రభుత్వం, పార్లమెంటు, భారతదేశంలోని రాష్ట్రాలూ, రాష్ట్రాలలో గల, జిల్లా పరిషత్తులూ, కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, గ్రామ పంచాయితీలు వగైరా.

సమానత్వపు హక్కు సమానత్వపు హక్కు రాజ్యాంగం అధికరణలు 14, 15, 16, 17, 18ల ప్రకారం ప్రసాదించబడింది. ఈ హక్కు చాలా ప్రధానమైనది, స్వేచ్ఛా సమానత్వాలు ప్రసాదించే ఈ హక్కు, క్రింది విషయాలకు గ్యారంటీనిస్తుంది..

చట్టం ముందు సమానత్వం: రాజ్యాంగ అధికరణ (ఆర్టికల్) 14 ప్రకారం, భారత భూభాగంలో ఉన్న వ్యక్తులందరూ సమానంగా, భారత చట్టాల ప్రకారం కాపాడబడాలి. అనగా ప్రభుత్వం వ్యక్తుల పట్ల కుల, మత, వర్ణ, వర్గ, లింగ, పుట్టినప్రదేశాల ఆధారంగా ఎలాంటి వివక్ష చూపరాదు.

**పౌరప్రదేశాలలో సామాజిక**

సమానత్వం, సమాన ప్రవేశాలు : అధికరణ 15 ప్రకారం, పౌరులు పౌర (పబ్లిక్) ప్రదేశాలయిన, పార్కులు, మ్యూజియంలు, బావులు, స్నాన ఘాట్లు, దేవాలయాలు మొదలగు చోట్ల ప్రవేశించుటకు సమాన హక్కులు కలిగి ఉన్నారు. ప్రభుత్వాలు పౌరుల పట్ల ఎలాంటి వివక్ష చూపరాదు. కానీ, కొన్ని సందర్భాలలో ప్రభుత్వం స్త్రీలకు, పిల్లలకు ప్రత్యేక వసతులు కల్పించవచ్చు. అలాగే సామాజికంగా వెనుకబడిన వారికి ప్రత్యేక సదుపాయాలు, ప్రభుత్వాలు కలుగజేయవచ్చు.

పౌర ఉద్యోగాల విషయాలలో సమానత్వం : అధికరణ 16 ప్రకారం, ఉద్యోగాలు పొందేందుకు, ప్రభుత్వాలు పౌరులందరికీ సమాన అవకాశాలు, హక్కులు కల్పించవలెను. ప్రభుత్వాలు, పౌరులకు ఎలాంటి వివక్షలూ చూపరాదు. 2003 'పౌర (సవరణ) బిల్లు' ప్రకారం, ఈ హక్కు, ఇతర దేశాల పౌరసత్వాలు పొందిన భారతీయులకు వర్తించదు.

అంటరానితనం నిషేధాలు అధికరణ 17 ప్రకారం, అంటరానితనాన్ని ఎవరైనా అవలంబిస్తూ వుంటే చట్ట ప్రకారం శిక్షార్హులు. అంటరానితనం నేర చట్టం (1955), 1976లో పౌరహక్కుల పరిరక్షణ చట్టం పేరు మార్పు పొందింది.

బిరుదుల నిషేధాలు అధికరణ 18 ప్రకారం, భారత పౌరులు, ఎలాంటి బిరుదులూ పొందరాదు. ఇతర దేశాల నుంచి కూడా ఎలాంటి బిరుదులు పొందరాదు. ఉదాహరణకు బ్రిటిష్ ప్రభుత్వం, రాయ్ బహాదుర్, ఖాన్ బహాదుర్ వంటి, "ప్రభుత్వ లేక రాజ్య సంబంధ బిరుదులు", సైన్య పరమైన బిరుదులూ ప్రకటించేది. ఇలాంటివి నిషేధం. కానీ విద్య, సంస్కృతీ, కళలు, శాస్త్రాలు మొదలగు వాటి బిరుదులు ప్రసాదించనూ వచ్చు, పొందనూ వచ్చు. భారతరత్న, పద్మవిభూషణ్ లాంటి వాటిని పొందినవారు, వీటిన తమ "గౌరవాలు" గా పరిగణించవచ్చు గాని, 'బిరుదులు'గా పరిగణించ రాదు. 1995 డిసెంబరు 15న సుప్రీంకోర్టు, ఇలాంటి బిరుదుల విలువలను నిలుపుదల చేసింది.

స్వాతంత్ర్యపు హక్కు భారత రాజ్యాంగము, తన అధికరణలు 19, 20, 21, 22ల ద్వారా స్వాతంత్ర్యపు హక్కును ఇస్తున్నది. ఇది వైయుక్తిక హక్కు, ప్రతి పౌరుడూ ఈ హక్కును కలిగి వుండడం, రాజ్యాంగ రచనకర్తల అసలు అభిలాష. అధికరణ 19, క్రింద ఆరు స్వేచ్ఛలను పౌరులకు ఇస్తున్నది.

వాక్-స్వాతంత్ర్యపు హక్కు, భావవ్యక్తీకరణ స్వాతంత్ర్యం. సమావేశాలకు స్వేచ్ఛ, ఈ సమావేశాలు శాంతియుతం గా, ఆయుధాలు కలిగి వుండరాదు. దేశం, ప్రజా శ్రేయస్సులను దృష్టిలో వుంచుకుని, ప్రభుత్వాలు వీటి అనుమతులు నియంత్రించనూవచ్చు.

సంస్థలు, సొసైటీలు స్థాపించే హక్కు, దేశ, ప్రజా శ్రేయస్సుల దృష్ట్యా ప్రభుత్వం వీటిని నియంత్రించనూ వచ్చు లేదా నిషేధించనూ వచ్చు.

భారత పౌరుడు, భారతదేశం అంతర్భాగంలో ఏ ప్రాంతంలోనైనా పర్యటించవచ్చు. కొన్నిసార్లు ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు దృష్ట్యా అంటు రోగం గల సమయాలలో వాటిని అరికట్టే ప్రయత్నాలలో, నిషేధించవచ్చు. పౌరుల ప్రయాణాలను

భారత అంతర్భాగంలో ఏ ప్రదేశంలోనైనా, పౌరులు, నివాసాన్ని ఏర్పరచుకోవచ్చు. కానీ, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల పరిరక్షణ దృష్ట్యా, ప్రభుత్వం కొన్ని నియంత్రణలు చేయవచ్చును.

భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా, పౌరులు వ్యాపారాలు, వర్తకాలూ, ఉద్యోగాలూ చేపట్టవ చ్చును. కానీ, నేరాలు గల వ్యాపారాలు, చీకటి వ్యాపారాలు, నీతి బాహ్య వ్యాపారాలు చేపట్టరాదు.

ఏ వ్యక్తిని అక్రమంగా నిర్బంధించకూడదు. అక్రమ నిర్బంధం నుంచి వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు రక్షణ కల్పించడం కోసం 20వ అధికరణ ఉద్దేశించబడినది.

ప్రాణాలు కాపాడుకోవడం వ్యక్తిగత స్వేచ్ఛ క్రిందనే పరిగణింపబడుతుంది. అధికరణ 21 ప్రకారం, ఏ పౌరుడూ తన స్వేచ్ఛనూ, జీవితాన్ని కోల్పోయే హక్కు కలిగిలేడు, చట్టాన్ని తప్పించి.

22వ అధికరణ నిర్బంధ నివారణ చట్టం. అధికరణ ప్రకారం ఏ ఒక్క వ్యక్తిని కారణం లేకుండా నిర్బంధంలోకి తీసుకొనరాదు. నిర్బంధంలోకి తీసుకున్న 24 గంటల్లోపు సమీప న్యాయమూర్తి ఎదుట హాజరు పరచాలి.

దోపిడిని నివారించే హక్కు బాలకార్మికుడు, 'స్వేచ్ఛా రహిత కార్మికులు' (కట్టు బానిసలు) గల విధానం నిషేధం. %ఒప్తళ తీఅస్త్రఫ్త్ ఘ్రుుబఅర్ వఞజాశ్రీశీతీఖఅశీఅ% అధికర ణలు 23, 24ల ప్రకారం, కట్టు బానిసత్వం, బాలకార్మిక విధానాలు నిషేధం. 14 ఏళ్లకు లోబడి గల బాలబాలికలకు అపాయకరమైన పనులు (కర్మాగారాలలో, గనులలో) చేయించుట నిషేధం. బాలకార్మిక విధానం, రాజ్యాంగ ఊపిరికే విఘాతం వంటిది. కట్టు బానిసత్వం, విధానంలో భూస్వాములు లేదా పెత్తందార్లు, మానవ హక్కులకు విఘాతాలు కలుగజేసేవారు. మానవులను కట్టు బానిసలుగా ఉంచుకుని, తరతరాల స్వాతంత్ర్యాన్ని హరించి వేసేవారు. ఈ దురాగతాన్ని మాన్పించడానికే ఈ హక్కు కల్పించబ డింది. మానవులకు 'బానిస వర్తకాలు', 'వ్యభిచారం' లాంటి అశ్లీల వృత్తులయందు బలవంతంగా ప్రవేశించేలా చేయు వారికి చట్టప్రకారం కఠిన శిక్షలున్నాయి. కానీ కొన్ని అత్యవసర సమయాలలో ప్రభుత్వాలు, జీతభత్యాలు లేని ఉద్యోగాలు, తప్పనిసరి సైనిక భర్తీలను చేపట్టుట వంటి వాటిని, ప్రత్యేక పరిస్థితులలో అనుమతించవచ్చును.

మత స్వాతంత్రపు హక్కు : భారతదేశంలో పౌరులందరికీ మత స్వాతంత్ర్యపు హక్కును, అధికరణలు(ఆర్టికల్స్) 25, 26, 27, 28ల ప్రకారం ఇవ్వబడింది. ఈ స్వేచ్ఛా స్వాతం త్ర్యం సెక్యులరిజం సూత్రాలను స్థాపించుటకు ఉద్దేశించి నది. భారత రాజ్యాంగం ప్రకారం, భారతదేశంలోని అన్ని మతాలు సమానమే. ఏ మతమూ ఇతర మతంపై ప్రాధాన్య తను కలిగి లేదు. ప్రతి పౌరుడు తన ఇష్టానుసార మతాన్ని అవలంబించుటకు స్వేచ్ఛ కల్పింపబడ్డాడు. పౌరులు తమ మతాల గూర్చి ఉపన్యసించవచ్చు. అవలంబించవచ్చు. మత వ్యాప్తి కోసం పాటుపడవచ్చు. అలాగే, మతపరమైన సంప్ర దాయాలను ఉదాహరణకు సిక్కులు కిర్పాన్లను తమ ఉద్యో గాలు చేయు సమయాన ధరించడానికి, ప్రజల శ్రేయస్సును, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడానికి నిరోధించవచ్చు.

ధార్మిక సంస్థలు, ప్రజోపయోగ స్వచ్ఛంద సంస్థలను స్థాపించుకొనవచ్చు. ఇతరత్రా, మత సంబంధం కాని కార్యకలాపాలను, ప్రభుత్వం నిర్దేశించిన చట్టాల ప్రకారం చేపట్టవచ్చు. చారిటబుల్ సంస్థలను ప్రజాపయోగం, సుహృద్భావన, నియమాలను పురస్కరించుకొని, తమ కార్యకలాపాలు చేయునట్లుగా ప్రభుత్వం నిర్దేశించవచ్చును. మతపరమైన కార్యకలాపాలకు ఎలాంటి పన్నులను విధించగూడదు, నిర్దేశించగూడదు. ప్రభుత్వాలు నడిపే విద్యా సంస్థలలో, ప్రత్యేక మతాన్ని రుద్దే బోధనలు చేపట్టకూడదు. అలాగే, ఈ ఆర్టికల్సోని విషయాలు, ప్రభుత్వాలు చేపట్టే ప్రజోపయోగ కార్యక్రమాలపై ఎలాంటి విఘాతాలు కలిగించగూడదు. ప్రభుత్వాలు చేపట్టే ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ విషయాలలో, ధార్మిక సంస్థల కార్యకలాపాలు అడ్డంకులుగా వుండరాదు. 25వ అధికరణ ప్రకారం ప్రతి వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు. 26వ అధికరణ ప్రకారం మత అభివృద్ధికి అవసరమైన ధార్మిక సంస్థలను స్థాపించుకోవచ్చు. 27వ అధికరణ ప్రకారం మతపరంగా ఏ వ్యక్తి పైన ఏ విధమైన పన్నులు విధించరాదు. 28వ అధికరణ ప్రకారం ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థల యందు మత ప్రబోధం చేయరాదు.

సాంస్కృతిక, విద్యాహక్కులు

భారత జాతీయపతాకం భారతదేశం, అనేక మతాలకు, భాషలకు, సంస్కృతులకు నిలయం. రాజ్యాంగం వీరికి కొన్ని ప్రత్యేక హక్కులను ఇస్తూంది. అధికరణ 29, 30ల ప్రకారం, మైనారిటీలకు కొన్ని హక్కులు ఇవ్వబడినవి. ఏ మైనారిటీలకు చెందిన వాడైననూ, ప్రభుత్వం వీరికి, ప్రభుత్వ, ప్రభుత్వ సహాయం పొందిన సంస్థలలో ప్రవేశానికి నిషేధించరాదు.

మైనారిటీలు, అనగా మతం, భాష, సాంస్కృతిక పరమైన మైనారిటీలు, తమ మతాన్ని, భాషలనూ, సంస్కృతినీ రక్షిం చుకొనుటకు, మైనారిటీ సంస్థలు స్థాపించుకొనవ చ్చును. ఆ సంస్థలద్వారా వారు, తమ అభ్యున్నతికి పాటుపడవచ్చు. ఈ సంస్థలలో దుర్విని యోగాలు జరుగుతున్న సమయాన ప్రభుత్వాలు తమ ప్రమేయాలు కలుగజేసుకోవచ్చును.

29వ అధికరణ భారతదేశంలోని ప్రతి పౌరుడు తమ స్వీయ భాషను, లిపిని, సంస్కృతిని సంరక్షించుకోవచ్చు.

30వ అధికరణ దేశంలోని ప్రాంతం వారైనా తమ భాష, లిపి, సంస్కృతిని సంరక్షించుకోవడానికి అవసరమైన విద్యాసంస్థలను స్థాపించి నిర్వహించుకొనవచ్చు.

రాజ్యాంగ పరిహారపు హక్కు 32వ అధికరణ రాజ్యాంగ పరిహారపు హక్కు ప్రాథమిక హక్కులకు ఏ పాటియైనా భంగం కలిగితే, రాజ్యాంగ పరిహారపు హక్కును కోరుతూ న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు. ఉదాహరణకు.. పౌరుడు, జైలు శిక్షను పొందితే, ఆ వ్యక్తి, న్యాయస్థానాలను ఆశ్రయించి, ఇది దేశ చట్టాలనుసారంగా వున్నదా లేదా అని ప్రశ్నించే హక్కును కలిగి ఉన్నాడు. ఒకవేళ, న్యాయస్థానం నుండి జవాబు "కాదు" అని వస్తే, ఆ వ్యక్తిని తక్షణమే విడుదల చేయవలసి వస్తుంది. పౌరుల హక్కులను వాటి సంరక్షణలను గూర్చి న్యాయస్థానాలను అడిగే విధానాలు కొన్ని ఉన్నాయి. న్యాయస్థానాలు కొన్ని దావాలను ప్రవేశపెట్టవచ్చు. ఆ దావాలు, హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, కో వారంటో, సెరియోరారి. ఒక వేళ దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడితే, ఈ హక్కులన్నీ యూనియన్ ప్రభుత్వంచే 'సస్పెండు' చేయబడుతాయి.

ఆస్తి హక్కు-ప్రాథమిక హక్కు భారత రాజ్యాంగం, ఆర్టికల్ 19, 31 వరకు గల విషయాలలో ఆస్తి హక్కును పౌరుల ప్రాథమిక హక్కుగా పరిగణించింది. ఆర్టికల్ 19, పౌరులందరికీ, ఆస్తులను సంపాదించడం, ఉంచుకొనడం, అమ్మడం వంటి హక్కులను కలుగజేసింది. ఆర్టికల్ 31 ప్రకారం.. 'పౌరులెవరూ తమ ఆస్తి హక్కును, ప్రభుత్వాల ద్వారా కోల్పోగూడదు'. ప్రభుత్వం ప్రజల అవసరాల రీత్యా పౌరుల ఆస్తిని గైకొన్న యెడల, ఆ ఆస్తిదారునికి 'కాంపెన్ జేషన్' చెల్లించవలెనని కూడా నొక్కి వక్కాణిస్తుంది. కానీ, భారత రాజ్యాంగం 44వ సవరణ ద్వారా, 1978లో ఈ ఆస్తి హక్కును, ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగిం చింది. ఓ క్రొత్త ఆర్టికల్ 300-ఏ, సృష్టింపబడింది. ఈ ఆర్టికల్ ప్రకారం "చట్టం ప్రకారం, పౌరుడు పొందిన ఆస్తిని, భంగం కలిగించరాదు". ఆస్తి హక్కు రాజ్యాంగ పరమైన హక్కుగా పరిగణించబడుతున్ననూ, ప్రాథమిక హక్కు హోదాను కోల్పోయింది.

## నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా తప్పదు

**సి ఐ రమేష్ బాబు**



**తెనాలి, మేజర్ న్యూస్ :** మోటార్ వాహన చట్టం నూతన నిబంధనలు అతిక్రమిస్తే జరిమానా పెంపు జరిగిందని వాహనదారులు నిబంధనలుబ్బాటించాలని త్రీ టౌన్ సి ఐ, ఎస్. రమేష్ బాబు పేర్కొన్నారు. స్థానిక త్రీటౌన్ పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నూతన మోటార్ వెహికల్ చట్టం పట్ల అవగాహన కల్గివుండాలన్నారు. మోటారు వాహన చట్టం అతిక్రమణకు పాల్పడే వారిపై జరిమానాలు అధికమయ్యాయని చట్టంలోని విధి విధానాలను సక్రమంగా పాటించాలన్నదే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈనెల 1వ తేదీనుండి చట్టం అమలులోకి వచ్చిందన్నారు. మోటార్ వాహన చట్టం నిబంధనలను అతిక్రమించి పట్టుబడిన వారికి నిబంధనల ప్రకారం వేసే జరిమానాలు ఈసేవా కేంద్రాలలో చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. జరిమానా చెల్లింపులో ఉదాసీనంగా వ్యవహరిస్తే , రెండవ సారి తనిఖీలలో పట్టుబడితే వాహనం సీజ్ చేస్తారని తెలిపారు. మోటారు వాహన చట్టం నిబంధనలను అతిక్రమించే వారిపై, చట్టపరంగా తీసుకునే చర్యలకు వాహనదారులు సిద్ధపడాల్సిందేనని అన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనం నడిపే వ్యక్తి తో పాటు, వెనుక ఉన్న వ్యక్తికి కూడా కలుపుకుని రెండువేలు వరకు జరిమానా పడుతుందని అన్నారు. భారీవాహనాలు ఓవర్ లోడింగ్ తొ పట్టు బడితే, జరిమానాల నగదు, గతం కంటే భిన్నంగా భారీగాపెంచడాన్ని గమనించి నిబంధనలు పాటించాలన్నారు. మోటారు వాహన నిబంధన చట్టం ఏ అతిక్రమణకు ఎంతజరిమానా అనే విషయాలను, సి ఐ రమేష్ బాబు వివరించారు.

## రౌడీ షీటర్లు భూ దందాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని,ఎలాంటి గొడవలకు, భూదందాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ హెచ్చరించారు. ఆదివారం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. గొడవలకు, భూదందాలకు పాల్పడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించవద్దని, అన్ని వివాదాలకు దూరంగా ఉండాలన్నారు. ఒకవేళ గొడవలు సృష్టించి ప్రజలను భయాందోళనకు గురిచేస్తే పిడి యాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా రౌడీషీటర్లు, రౌడీయిజానికి పాల్పడినట్లయితే గ్రామీణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్, ఎస్సై మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుంటూరు వెస్ట్ పోలీస్ సబ్ డివిజన్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం

గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ : గుంటూరు వెస్ట్ సబ్ డివిజన్ పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేంద్ర నగర్ మొదటిలైన్ లోని ఓ అపార్ట్మెంట్ ఫ్లాటులో పేకాట శిబిరంపై పోలీసుల ఆకస్మిక దాడులు చేశారు. 13 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్, 54,100/-రూపాయల నగదును సీజ్ చేశారు. వెస్ట్ పోలీస్ సబ్-డివిజన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడినా, బహిరంగ మద్యపానం చేసినా కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజా శాంతికి భాగం కలిగే విధంగా రోడ్లపైన బైక్ రేస్ చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామనీ పోలీసులు హెచ్చరించారు.

## ఆర్వోబీ పనులు వేగవంతం చేయండి

**మూడు వంతెనల వద్ద నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే నసీర్**

**నాణ్యతలో రాజీ పడొద్దని అధికారులకు ఆదేశం**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో





గుంటూరు సమగ్రాభివృద్ధికి ప్రణాళికాయుతంగా పని చేస్తున్నామని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులన్నీ త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరులో నిర్మాణంలోని ఉన్న మూడు వంతెన నిర్మాణ పనులు ఆదివారం ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఇప్పటి వరకు జరిగిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంత వరకు పనులు పూర్తయ్యాయి ? ఎప్పటిలోగా ప్రజలకు అందుబాటులోకి వస్తాయి ? పనుల నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు ఎదురవుతున్నాయి ? వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాల్లో నాణ్యతకు రాజీపడొద్దని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు నగరాభివృద్ధికి మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు చేపడుతున్నామని తెలిపారు. గుంటూరు నగరంలో ఆర్వోబీల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహకారంలో పనులు చేపట్టామని చెప్పారు. ఈ పనులు పూర్తయితే గుంటూరులో ట్రాఫిక్ సమస్య పరిష్కారమవుతుందని అన్నారు. పనులు పురోగతిని పరిశీలించామని, వేగవంతంగా పూర్తి చేసేందుకు ఆదేశాలిచ్చామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట సంబంధిత అధికారులు, పార్టీ నాయకులు ఉన్నారు.

## ఘనంగా శంకర కంటి ఆసుపత్రి వార్షికోత్సవ వేడుకలు

- **ఆంధ్రప్రదేశ్‌లో కంటి వైద్యం అందిస్తున్న అతిపెద్ద ఆసుపత్రిగా శంకర కంటి ఆసుపత్రి గుర్తింపు**
- **ముఖ్య వైద్యాధికారి సుధాకర్ పొట్టి**




**పెదకాకాని, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో కంటి వైద్యం అందిస్తున్న అతిపెద్ద ఆసుపత్రిగా శంకర్ కంటి ఆసుపత్రి గుర్తింపు పొందిందని శంకర్ కంటి ఆసుపత్రి ముఖ్య వైద్యాధికారి డాక్టర్. సుధాకర్ పొట్టి అన్నారు. మండల కేంద్రమైన పెదకాకాని జాతీయ రహదారి ప్రక్కన ఉన్న శంకర్ కంటి ఆసుపత్రి 21 వ, వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాదాల రత్నగిరి బాబు, మెడికల్ అడ్మినిస్ట్రేషన్ క్వాలిటీ అండ్ ట్రైనింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కౌశిక్ లు విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ పొట్టి మాట్లాడుతూ శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పెదకాకాని జాతీయ రహదారి ప్రక్కన ఉన్న శంకర కంటి ఆసుపత్రిలో మొదట 125 పడకులు,5గురు డాక్టర్లు, సిబ్బంది 50 మందితో ప్రారంభించి నేడు 330 పడకలు 60 మంది డాక్టర్లు, 250 మంది సిబ్బందితో ప్రత్యేక గుర్తింపు పొందిన అన్నారు. 2004 సంవత్సరం నందు 1,41,005 మందికి ఓపి సేవలు 45,420 మందికి ఉచిత కంటే చికిత్సలు అందించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. సహకరించిన డాక్టర్లకు, ఆసుపత్రి సిబ్బందికి, జిల్లా అందత్వ నివారణ సంస్థ కో స్పాన్సర్ల సహాయ, సహకారాలతో సాధ్యపడిందన్నారు. 138 కళ్ళ దాతలు నుండి 276 కళ్ళును దానం తీసుకోవడం జరిగిందన్నారు.




డాక్టర్ కౌశిక్ మాట్లాడుతూ ఈనాటికీ ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ఈ స్థానంలో నిలిచినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. 21 సంవత్సరంలో ఎంతో ప్రగతి సాధించిందని, రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని కోరారు. మాదాల రత్నగిరి బాబు మాట్లాడుతూ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతి స్వామి వారి కోరిక మేరకు పెదకాకాని జాతీయ రహదారి ప్రక్కన 4.5 ఎకరాలు శంకర కంటి ఆసుపత్రి నిర్మాణమునకు విరాళంగా ఇచ్చానని, గ్రామీణ పేద ప్రజలకు సేవా భావములో కంటి చూపు ప్రసాదిస్తున్నందుకు ఆసుపత్రిని కొనియాడారు. ఈ సందర్భంగా రూ. రెండు లక్షల విరాళంగా అందజేశారు. ఆసుపత్రిలో 20 సం.రాలు సర్వీసు పూర్తి చేసుకున్న ముగ్గురు, 15 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న 8 మందికి, 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నలుగురికి,5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 10 మందికి లాంగ్ సర్వీస్ అవార్డులను ముఖ్య అతిధుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనిట్ హెడ్స్ త్రిపుర, మాధవిలు, డాక్టర్లు, నర్సులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

**పి. బాలు (చిన కొండయ్య)**
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

**నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు**

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | |
|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 | ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 |
| ఎం.ఏడుకొండలు<br>సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి<br>సెల్ : 9030880455 | జి.హిరన్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్చి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్ : 9963343327 |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి రిపోర్టర్<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్: 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 9440822538 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |

| | | | | |
|---|---|---|---|---|
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్:8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్: 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్: 7075942600 | వి.వెంకటరెడ్డి<br>బొల్లాపల్లి రిపోర్టర్<br>సెల్ : 80191 99991 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |